# సోమిరెడ్డి ఈసారి డిపాజిట్ తెచ్చుకో చూద్దాం.



సమావేశంలో మాట్లాడుతున్న కాకాణి

- నాలుగు సార్లు సోమిరెడ్డిని తన్ని తరిమేసిన ఆయన బుద్ధి మాత్రం మారడం లేదులి
- వచ్చే ఎన్నికల్లో కలెక్షన్ల కోసం సోమిరెడ్డి రకరకాల వేషాలు, పాట్లు
- వ్యవసాయంపై ఎల్లో మీడియా తప్పుడు రాతలు రాస్తున్నారు
- ఆర్.బి కేలపై అవాస్తవ ప్రచారాలు
- 2024 ఎన్నికల్లో జగన్ విజయం సాధించి ముఖ్యమంత్రి కావడం ఖాయం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి
- రైతు భరోసా కేంద్రాలు ఆర్ బి కే ల పై ఎల్లో మీడియా అవాస్తవ ప్రచారాలు చేస్తోంది
- మంత్రి కాకాని


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

సోమవారం 9 అక్టోబర్ 2023 పేజీలు : 4






# ఉమ్మడి కుటుంబాల ఉనికేది?



- తెగిపోతున్న అనుబంధాలు... ప్రేమ పాశం నానాటికి కరువు
- ఉమ్మడి కుటుంబాలు లేవు.... అప్పటి ఆత్మీయతలు లేవు
- మనసు మమత అసలు లేవు....
- అనుబంధాలే భవ బంధాలై వెలిగేది దెన్నడు....?



## కనుమరుగవుతున్న... ఉమ్మడి కుటుంబాలు

సమాజంలో ఆధునికత విదేశీ సంస్కృతి నాగరికత పెరిగి ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో మౌలిక మార్పులు జరుగుతున్నాయి (సంభవిస్తున్నాయి). త్వరలోనే ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కనుమరుగయ్యే పరిస్థితులు రానున్నాయి. నేటి రోజుల్లో ఎవ్వరూ ఫ్యామిలీ అంటే ఇష్ట పడటం లేదు. చిన్న కుటుంబాలు చింతలేని కుటుంబాలు నాటి సామెత నేడు చిన్న కుటుంబాలలో చింతలు ఎక్కువ గొడవలు వ్యసనాలు' గౌరవాలు తక్కువై వ్యక్తి కేంద్రంగా కుటుంబాలు రూపు మార్చు కుంటున్నాయి.కుటుంబాలు సమాజానికి వెన్నెముక వంటివి. అన్ని జీవాలను మించి మనుషులకు మాత్రమే ఉండే అరుదైన వరం. ఒక అదృష్టం. వసుదైక కుటుంబం అని చాటే భారతీయ జీవనశైలిలో కుటుంబాలు మొట్ట మొదటి పాఠశాలలు. అ- అమ్మ తో మొదలు పెట్టి అత్త తాత అనే బంధాలు నేర్పడం నుంచి మొదలుకుని పురాణాలు ఇతిహాసాలు అలవోకగా తాతలు పెద్దనాన్నలు కథల రూపంలో చెప్పే జీవిత పాఠాలు నేర్పేది మన ఉమ్మడి కుటుంబాలలోనే. అటువంటి కుటుంబాలలో ఒకప్పుడు మనుషుల మధ్య ప్రేమాను రాగాలు, ఆత్మీయ సంబంధాలు ఉండేవి. ఇంటి నిండా నాయనమ్మ, అమ్మమ్మ, తాతయ్య, అత్తమ్మ, పిన్ని, బాబాయ్, మామ య్యలతో ఇంటి నిండా కుటుంబ సభ్యులతో కళకళలాడుతూ అందరూ కలిసిమెలిసి ఉండేవారు. వసుదైక కుటుంబం యొక్క ఘనత చాటిచెప్పిన దేశం మనది. ఒకప్పుడు ఎటు చూసిన ఉమ్మడి కుటుంబాలతో సమాజం మొత్తం కలిసికట్టుగా కుటుంబం లాగా ఉండేవారు. ప్రస్తుత కాలంలో ఎక్కడో అరకొర గ్రామాల్లో, గిరిజన గ్రామాల్లో అక్కడక్కడ తప్ప ఎక్కడ ఉమ్మడి కుటుంబాల జాడ కనబడుటలేదు. విలువల క్షీణతకుటుంబ విలువలు,కట్టు బాట్లు ఇక ఉండవు. ఇష్టారాజ్యం రోజులు వచ్చాయి. అన్నా దమ్ములు, అన్నా చెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ళ, భార్యా భర్తల మధ్య బలమైన బంధాలు ఇప్పుడు లేనే లేవు. సమస్త మానవ సంబంధాల స్వభావ స్వరూపాలు మారిపోయి కుటుంబ పరువు ప్రతిష్టలు మసక బారుతున్నాయి. మనిషి తత్వం అంతరించి" మనీ"తత్వం పెరిగింది.

గూడూరు ప్రతినిధి, ప్రజాప్రశ్న

- ఈసారి విక్టరీ ఎవరిదో?
- గూడూరు ఎమ్మెల్యే టికెట్ ఎవరిదో..?

సోమవారం అభ్యర్థిని ఖరారు చేయనున్న జగన్ సర్కార్

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరు రాజకీయాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. మొన్నటి వరకు ముందస్తు ఎన్నికలు ఉంటాయనే చర్చ జోరుగా జరిగినప్పటికీ అలాంటి పరిస్థితులు ఏం లేవంటూ అధికా ర వైసీపీ చెప్పుకుంటూ వస్తోంది. మరోవైపు ప్రతిపక్ష నేత చంద్రబాబు అరెస్టు తర్వాత.ఏపీలో సమీకరణాలు మారుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇదిలా ఉంటే మరోసారి అధికారంలోకి రావటమే లక్ష్యంగా వైసీపీ పావులు కదిపే పనిలో పడింది. ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం అనే పేరుతో వైసీపీ ఎమ్మెల్యేలు క్షేత్రస్థా యిలో పర్య టిస్తున్నారు. దీనిపై పార్టీ అధినేత జగన్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే సదరు ఎమ్మెల్యేలకు హెచ్చరికలు జారీ చేస్తూ అప్రమత్తం చేస్తున్నారు. ఇప్పటికే. టికెట్లపై కసరత్తు ప్రారంభించిన వైసీపీ అధినా యకత్వం మరో కీలక భేటీకి తలపెట్టింది. ఈ కీలక సమావేశానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ లు, నియోజకవర్గ ఇన్చార్జులు, రీజనల్ కో ఆర్డినేటర్లతో పాటు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు కూడా హాజరుకానున్నారు

### గూడూరు టికెట్ పై సర్వత్ర ఉత్కంఠ..

జరగబోయే సభ గూడూరు వైసీపీ నేతలతో సీఎం జగన్ ఆదివారం భేటీ కానున్నారు. ఈ భేటీ లో గూడూరు టికెట్ ఎవరికీ ఇస్తారో వారికి చెప్పబో తున్నట్లు సమాచారం. గూడూరు వైసీపీకి

..మిగతా 3 లో

## వైసీపీలో గూడూరు సీటు ఎవరిది

మారుతున్న ' గూడూరు' రాజకీయం సమీకరణలు



ప్రజాప్రశ్న సోమవారం 9 అక్టోబరు 2023

## చేగువేరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేపు వేముల పాలెం లో సేవా కార్యక్రమాలు



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా గూడూరు చేగువేరా ఫౌండేషన్ ఏర్పాటుచేసి 11ఏళ్ళు పూర్తిచేసుకుని 12వ సంవత్సరంలోకిఅడుగుపెడుతున్నామని, ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నా మని ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మండ్ల సురేష్ బాబు తెలిపారు.గూడూరులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చేగువేరా వర్ధంతిని పురస్కరించుకుని వేములపాళెం ప్రాంతంలో మండ్ల అజిత జ్ఞాపకార్థం మూడు వందలమంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని. ఈ కార్యక్రమానికి ఆర్డీవో కిరణ్ కుమార్ హాజరవుతారని ఆయన వివరించారు దీని వేముల పాలెం ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు మా చేగువేరా ఫౌండేషన్ ఎక్కడ పేదలు ప్రజలు ఉంటే అక్కడ సేవ చేసేందుకు ముందుంటుందని ఆయన వివరించారు.

## భగవద్గీత ప్రవచనాలు ప్రారంభం



**శ్రీకాళహస్తి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** శ్రీకాళహస్తి సుఖ బ్రహ్మ ఆశ్రమం ఆధ్వర్యంలో భగవద్గీత లోని రాజవిద్య రాజ గుణ యోగం అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనం ప్రారంభించారు. స్థానిక ముత్యాలమ్మ గుడి కళ్యాణ మండపంలో భగవద్గీత ప్రవచన కార్యక్రమాన్ని సుఖ బ్రహ్మ పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆశ్రమ స్వామీజీ శ్రీ స్వత్మాత్మానందగిరి స్వామి ఆధ్యాత్మిక ప్రవచనం అనుగ్రహ భాషణం చేస్తూ జీవుడు ప్రాబర్త కర్మల గురించి తెలుసుకోవాలన్నారు. పూర్వజన్మ కర్మలను గురించి తెలుసుకుంటూ కర్మను నుంచి విముక్తి పొంది మోక్ష మార్గాన్ని పొందాలంటే గురువును ఆశ్రయించి జ్ఞానాన్ని పొందాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు జనార్దన్ రావు గరికపాటి రమేష్ బాబు న్యాయవాది రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో టిడిపి నిరసన ర్యాలీ.

**సూళ్లూరుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం సూళ్లూరుపేట పట్టణ పురవీధుల్లో శాంతియుత నిరసన ర్యాలీ చేపట్టారు. అక్రమంగా అరెస్టు చేసిన నారా చంద్రబాబు నాయుడు ని విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు, సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ నినాదాలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సోమవారం జరగబోయే తీర్పు న్యాయబద్ధంగా ఉంటుందని ఆశ భావం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరసా రత్నం , టిడిపి అధికార ప్రతినిధి తిరుమురు సుధాకర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఏజ్ కిషోర్, మేదా సాయి, చిట్టేటి పెరుమాళ్లు, మాధవ నాయుడు, నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు , టిడిపి అభిమానులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్‌లో గెలిచేదెవరు?

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల వేడి మ్మొదలైంది. మరి కొన్ని నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆయా పార్టీలు ఇప్పటి నుంచే వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో గెలుపొందాలనే లక్ష్యంతో పార్టీలన్నీ అనేక ఎత్తులు వేస్తున్నాయి. ఇదే తరుణంలో అనేక సంస్థలు సర్వేలు చేస్తూ ఏ పార్టీ అధికారంలోకి వస్తుందని తేల్చేస్తున్నాయి. ఈ సర్వేల ఫలితాలు కొన్ని పార్టీలకు బూస్ట్ ఇస్తుంటే మరికొన్ని పార్టీలకు మేల్కొనాలని గుర్తు చేస్తోంది.వైసీపీ పాలనపై ఓటర్లకు విసుగుపుట్టేసినట్లు కన్పిస్తోంది. ఇటీవలి కాలంలో సర్వేలన్నీ టీడీపీకి అనుకూలంగానే వస్తున్నాయి. తాజాగా ఇండియా టీవీ సీఎన్ఎక్స్ సంస్థలు ఏపీలో పార్లమెంటు ఎన్నికలపై సర్వే నిర్వహించాయి. వైసీపీ గ్రాఫ్ తగ్గిందనీ.. టీడీపీకి ఆదరణ బాగా పెరిగిందనీ సర్వేలో వెల్లడైంది. కాంగ్రెస్, బీజేపీలు కేవలం 2 శాతం ఓట్లు మాత్రమే సాధిస్తాయని తేలింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ నేతలను వరుసగా అరెస్టు చేయడం, భూకబ్జాలు వంటి విషయాలు వైసీపీ గ్రాఫ్ తగ్గడానికి కారణమని ఇండియా టీవీ సీఎన్ఎక్స్ సర్వే తెలిపింది. జనసేన పార్టీ సాధించే ఓట్ల శాతాన్ని ఈ సర్వే లెక్కలోకి తీసుకోలేదు. టీడీపీ, జనసేన కలిసే పోటీచేస్తాయి కనుక సైకిల్ జోరు మరింత పెరిగే అవకాశముంది.2019 ఎన్నికల్లో ఏపీలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో వైసీపీ 25 స్థానాలకు గాను 22 స్థానాల్లో విజ ఎగురవేసింది. ఈసారి. కూడా అన్ని స్థానాల్లో గెలుపు కోసం ప్రయత్నిస్తోంది. ఇందుకు సబంధించి సీఎం వైఎస్ జగన్ ప్యాక్ సర్వేతో పాటు స్పెషల్ సర్వేలు కూడా చేయిస్తు న్నారు. సర్వేల ఆధారంగా గెలుపు గుర్రాలను గుర్తించి వారికి టికెట్ ఇవ్వాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. వైసీపీ ఇలా గెలుపుపై భీమాగా ఉన్న తరుణంలో ఇండియా. టీవీ-సీఎన్ఎక్స్ సంస్థ చేపట్టిన సర్వేలో వైసీపీకి గూబగుయ్ మనిపోయే ఫలితాలు వచ్చాయి. వైసీపీ పార్లమెంట్ ఎన్నికల్లో కంటే ఈసారి ఓట్ల శాతం తగ్గుతుం దీని ప్రకటించింది. ఈసారి వైసీపీకి 46 శాతం ఓట్లు, టీడీపీకి 42 శాతం ఓట్లు వస్తాయని సర్వే స్పష్టం చేసింది. అలాగే బీజేపీకి, కాంగ్రెస్ పార్టీల కేవలం ప్రభావం ఏమాత్రం ఉండవని 2 శాతం మాత్రమే సాధిస్తారని తెలిపింది. ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ సంస్థ సర్వే ప్రకారం టీడీపీ 10 చోట్ల గెలుస్తుందని తేటతెల్లమైంది. గత పార్లమెంటు ఎన్నికల్లో టీడీపీ 3 స్థానాల్లో గెలిచింది. తాజా సర్వే: ప్రకారం వైసీపీ 7 పార్లమెంట్ స్థానాలను కోల్పోతుందని తెలిపింది. మరోవైపు టీడీపీ మరో 7 స్థానాలను తన ఖాతాలో వేసుకోనుందని తెలిపింది. అయితే జనసేన గత ఎన్నికల్లో ఒక్క పార్లమెంట్ స్థానాన్ని కూడా గెలవలేదు. ఈ నేపథ్యంలో సర్వేలో ఆ పార్టీ ఓట్ల శాతాన్ని సర్వే లెక్కలోకి తీసుకోనట్లు కనిపించింది. ప్రస్తుతం టీడీపీ జనసేన పొత్తు నేపథ్యంలో ఈ సంఖ్యలు మరింత తారుమారై, టీడీపీకి మరిన్ని స్థానాలు. పెరిగే అవకాశం వుంది.

**-అధికార పార్టీ గ్రాఫ్ డౌన్ :**

ఎన్నికలకు ప్రజల్లో ఆదరణ కొంత మేర తగ్గిందని ఇండియా దేవీ సిఎన్ఎక్స్ సర్వేలో తెలిపింది. వైసీపీ అవినీతి అక్రమాలు, అక్షమ అరెస్టులు వైసీపీ ఇమేజ్ను పూర్తిగా దెబ్బతీశాయని తెలుస్తోంది. అలాగే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ నేతల వరుస ఆరెస్టేలు, భూ కష్టాలు వంటి విషయాలు వైసీపీకి కారణమని సర్వేలో ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ సర్వే తెలిపింది. ఏది ఏమైనా ఆంధ్రాలో ఏ పార్టీ గెలుస్తుందో ఏ పార్టీ ఊడుతుందో మరి కొద్ది నెలలు వేచి చూడాల్సిందే....?



## మాతమ్ముకు పొంగళ్ళు.

**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి మండలం నారావారిపల్లి ఎస్సీ కాలనీలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులు నిరసిస్తూ జైలు నుంచి త్వరగా బయట రావాలని కోరుకుంటూ కాలనీవాసులు మాతమ్మకు పొంగళ్ళు పెట్టారు. నారావారిపల్లె ఎస్సీ కాలనీ నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు మాతమ్మ పొంగలితో వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాలనీలో ఉన్న మాతమ్మ గుడికి వచ్చి పొంగళ్ళు పెట్టుకుని చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటపడాలని అమ్మవారిని వేడుకున్నారు అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ మా నాయకుడు.మాగ్రామ ముద్దు బిడ్డ నారా చంద్రబాబు నాయుడు పై వైసిపి ప్రభుత్వం పెట్టిన కేసులు అన్ని తప్పుడు కేసులు అని అతను ఎటువంటి తప్పు చేయడని. రాజకీయంగా ఏదురుకోలేకనే కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జనార్ధన్ ,లతీష్ ,నారా సుబ్రమణ్యం నాయుడు , గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి కృషి చేద్దాం

- ఫైర్ బ్రాండ్ పులివర్తి సుధా రెడ్డి.
- పల్లె పల్లెలో సమస్యల సుడిగుండాలే.
- పరిష్కరించకపోతే పోరాటం తప్పదు
- హెచ్చరించిన ఫైర్ బ్రాండ్ పులివర్తి సుధారెడ్డి
- చిమ్మ చీకట్లు కమ్ముకున్న దళితవాడల్లో కాంతి రేఖగా వెలుగునిచ్చిన సుధమ్మకు వెల్లువెత్తిన అభినందనలు.
- జోరందుకున్న కార్యకర్తల ప్రచార హెూరు.



**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి కృషి చేద్దామని కార్యకర్తలకు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం చిన్నగొట్టిగల్లు మండలంలోని చిట్టెచెర్ల పంచాయతిలో పులివర్తి సుధారెడ్డి "బాబుతో నేను" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైనమిక్ లీడర్ సుధా రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి మూడుసార్లు ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలు అందించిన నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, ఇది ముమ్మాటికీ రాజకీయ కుట్రేనని అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును దేశ దేశాల నాయకులే ఖండిస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రజల అభ్యుదయం కోసం పాటుపడే నారా చంద్రబాబు నాయుడు ఏనాటికైనా కడిగిన ముత్యంలా చరిత్ర పుటల్లో నిలిచిపోతారని అన్నారు. మండలంలోని దేవరకొండ మల్లెలవాండ్లపల్లి, దళిత వాడల్లో వెదురు బొంగులే విధ్యుత్ స్థంబాలుగా మారడంతో, ప్రజలు ఈ సమస్యను అధికారులు దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆమెకు విన్నవించడంతో అధికారులుపై ఫైర్ బ్రాండ్ సుధారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. పరిష్కరించకుంటే పోరాటం తప్పదని హెచ్చరించడంతో వారం రోజుల్లోనే పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.సంధ్య వెలుగులు కనుమరుగైనా.. కారు చికట్లు కమ్ముకొనిన ఆ దళితవాడల ప్రజల సమస్యల పరిష్కారానికి వెలుగునిచ్చే కాంతి రేఖగా మారిన సుధమ్మ కు జనం నీరాజనాలు పలుకుతూ,తమ అభినందనలతో జేజేలు పలికారు.ఈ సారి జరిగే ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే గా పులివర్తి నాని కి అవకాశం ఇవ్వాలని కోరుతూ ప్రచార కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేసారు. ఫైర్ బ్రాండ్ పులివర్తి సుధారెడ్డికి ఘన స్వాగతం పలికినచిన్నగొట్టిగల్లు మండల కన్వీనర్ బెల్లంకొండ మురళి, మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ, నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షులు దూది జశ్వంత్, ప్రజలు పుష్ప గుచ్ఛాలతోను, మహిళలు మంగళ హారతులతో టిడిపి ఫైర్ బ్రాండ్ పులివర్తి సుధారెడ్డికి ఘన స్వాగతం పలుకుతూ బ్రాహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న శనివారం 7 అక్టోబరు 2023



## నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానమునకు నిత్య అన్నదాన పథకానికి నెల్లూరు వాస్తవ్యులు ప్రసన్నంబా, రేబల ముత్తు రజనీకాంత్ రెడ్డి పేరు మీద రూపాయలు లక్ష రూపాయలు విరాళంగా చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కేవీ సాగర్ బాబు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## దుగరాజపట్నం కాలువ నిర్మాణానికి భూమి పూజ పనులు ప్రారంభం



**వాకాడు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** వాకాడు మండల పరిధిలోని దుగరాజపట్నం చెరువుకు స్వర్ణముఖి బ్యారేజీ నుండి జలాలు సరఫరా చేసేందుకు దాదాపు దశాబ్దం క్రితం కాలువ నిర్మాణానికి ప్రతిపాదించడం,నిధులు మంజూరు కావడం, అనేక సాంకేతిక భూ సమస్యలతో వాయిదా పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా నిధులు మంజూరు కోసం వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి తీవ్ర కృషి చేసి నిధులు మంజూరు చేయించడం, ఆ తర్వాత సాంకేతిక సమస్యలు సైతం అధిగమించి, ఉత్సాహవంతుడైన కాంట్రాక్టర్కు ఆ పనులు రావడంతో, ఎట్టకేలకు భూమి పూజతో పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి,ప్రముఖ కాంట్రాక్టర్,ఈ కాలువ నిర్మాణానికి కాంట్రాక్టర్ కల్లూరు సర్పంచ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, జల వనరుల శాఖ ఏఈ లీలా మోహన్, దుగరాజపట్నం రైతులు, వైకాపా నాయకులు మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సహకారంతో త్రాగు నీటి సరఫరా

**సూళ్లూరుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సూళ్లూరుపేట పట్టణం లోని వట్రపాలెం వెనక వైపు ఉన్న దువ్వూరు నల్లారెడ్డి పాలెం వాసులకు ఉచితంగా త్రాగు నీటిని అందించే వసతిని లయన్స్ క్లబ్ అఫ్ సూళ్లూరుపేట షార్ అద్వర్యం లో ప్రారంభించారు, ఆదివారం ఉచిత త్రాగు నీటి సరఫరా ను సెయింట్ గోబిన్ జనరల్ మేనేజర్ మోహన్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది , చెన్నై లోని హెచ్ బి కే ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన మానస కారుణ్య మరియు ప్రాజక్టు చైర్మన్ లలిత రెడ్డి సహాయ సహకారాలతో ఈ ఉచిత త్రాగు నీటి సరఫరాను అందించడం జరిగింది, త్రాగునీటి సదుపాయం అందుబాటులో లేని దువ్వూరు నల్లారెడ్డి పాలెం వాసులు లయన్స్ క్లబ్ వారు నీటి వసతి కల్పిచడం పట్ల కృతజ్ఞతలు తెలియజేసారు, లయన్స్ క్లబ్ అఫ్ సూళ్లూరుపేట షార్ అధ్యక్షులు ఆదిశేషా రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు జెట్టి ,కోశాధికారి అప్పారావు సారధ్యం లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## గడూరులో వైసీపీ సీటు ఎవరిది

**మొదటిపేజీ తరువాయి :** కంచుకోట కావడంతో గూడూరుపై జగన్ దృష్టి పెట్టి నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. ఒకే తాటిపై నేతలను తీసుకొచ్చి త్వరలో జరగబోయే ఎన్నికలో గూడూరు వైసీపీ కైవసం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రూప్ రాజకీయాలకు చెక్ పెట్టనున్నారు. అసమ్మతి నేతలను బుజ్జగించే బాధ్యతలు పలువురు కి అప్పగించే విధంగా జగన్ చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

# భరతనాట్యాన్ని నేటి తరం.. యువత నేర్వాలి



-స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్పర్సన్ పొనకా దేవసేనమ్మ

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** మన దేశ కళ అయినటువంటి భరతనాట్యాన్ని నేటి తరం యువత, పిల్లలకు అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న మల్లికకు తమవంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని స్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ కొనియాడారు. గూడూరు పట్టణంలోని డీ.ఎన్.ఆర్ కమ్యూనిటీహాలులో జరిగిన కార్యక్రమంలో ఆమెతోపాటు డాక్టర్ రోహిణి పాల్గొని సరికొత్త రికార్డు నమోదు చేసిన వారికి సర్టిఫికేట్లు ప్రదానం చేశారు.పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ లో శ్రీ శివ లలిత భరతనాట్య కళాక్షేత్రం సంస్థ అద్వర్యంలో భరతనాట్య కళాకారులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.గూడూరుకు చెందిన పిండి మల్లిక అద్వర్యంలో శ్రీ శివ లలిత భరత నాట్య కళాక్షేత్రం సంస్ద ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మల్లిక ద్వారా శిక్షణ పొందిన కళాకారులు న్యూఢిల్లీలో ప్రతిభ చాటి సరికొత్త రికార్డు నమోదు చేశారు.దీంతో స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ దేవసేనమ్మ,మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి ని అభినందించి ఆమెకు సర్టిఫికేట్లు అందజేశారు.అనంతరం స్వచ్ఛ ఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ మన దేశ సంస్కృతిలో భాగమైన భరతనాట్యాన్ని అభివృద్ధి పరిచేందుకు మల్లికా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఆమెకు మా సహకారం ఎల్లవేళలూ ఉంటుందని సభాముఖంగా హామీ ఇచ్చారు.పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారని,ఇక్కడకు వచ్చిన వారిని చూస్తే తెలుస్తోందన్నారు.కళలను ప్రోత్సహిస్తామని ఆమె వివరించారు.ఆంధ్ర మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ మన దేశ కళలు సైన్స్ తో ముడిపడి ఉంటాయనడానికి ఉదాహరణ భరతనాట్యం అన్నారు.నేర్చుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన వ్యాయామం దొరుకుతుందని వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు. అనంతరం సన్మానాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ మురళీక్రిష్ణ, రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ ముని గిరీష్,టివిఎల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి ఈసారి డిపాజిట్ తెచ్చుకో చూద్దాం

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఎల్లో మీడియా లో పుచ్చిపోయిన మెదళ్లతో రోత పుట్టేలా రాతలు రాస్తున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు.ఆర్ బి కే ల ద్వారా 4 లక్షల టన్నుల ధాన్యాన్ని బియ్యాన్ని సేకరించాం, 9 గంటల ఉచిత విద్యుత్తు తో పాటు పంటల బీమాను అమలు చేస్తున్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం.స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు అవినీతికి పాల్పడ్డారు.రాష్ట్రంలో 42 స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల కోసం రూ.3వేల 700 కోట్లను విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.చంద్రబాబు చేసిన అవినీతి గురించి మాట్లాడకుండా అరెస్టు అక్రమమని టిడిపి నేతలు చెబుతున్నారు.చంద్రబాబు అవినీతికి పాల్పడటం లేదని కోర్టు లకు చెప్పడం లేదు.సెక్షన్ ల గురించే చెబుతున్నారు.లోకేష్ ఢిల్లీకి వెళ్లి వ్యవస్థలను మేనేజ్ చేయాలని ప్రయత్నాల్లో ఉన్నారు.చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి ఆందోళనలకు పిలుపునిచ్చిన కార్యక్రమాలకు మాత్రం ప్రజలు రావడం లేదు.ప్రజల్లో చంద్రబాబుకు ఎంత పరపతి ఉందో దీన్ని బట్టి చూస్తే అర్థమవుతుంది.స్కిల్ కేసులో అవినీతి జరిగిందని ఇప్పటికే ఆదాయపన్ను శాఖ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ లు నిర్ధారించాయి.కానీ ఎల్లో మీడియా మాత్రం తప్పును కప్పిపుచ్చుకునేందుకు తంతాలు పడుతోంది.ఒక వైపు చంద్ర బాబు కు మద్దతుగా రాయడం.మరో వైపు ఏదో ఒక శాఖ పై విమర్శలు చేయడం పరిపాటిగా మారింది.రైతు భరోసా కేంద్రాలపై ఈరోజు రాశారు,ఈ కేంద్రాలు ఏర్పాటు చేయాలనే ఆలోచన చంద్రబాబుకి ఎందుకు రాలేదు. 2014 ఎన్నికల్లో రైతులకు పూర్తి రుణమాఫీ చేస్తానని చంద్రబాబుమోసం చేశారు. అప్పుడు. పచ్చ మీడియా కు రైతులు దుకుగుర్తుకురాలేదు.చంద్రబాబుజీవితంచీకటిమయమైంది.వ్యవసాయ శాఖ మంత్రిగా సోమిరెడ్డి ఉన్న రోజుల్లో రైతుల ప్రయోజనాలను కమిషన్ల కోసం తాకట్టు పెట్టారు. కమిషన్లు తెగమెక్కి కోట్లు సంపాదించిన సోమిరెడ్డి నేడు మాట్లాడటం విడ్డూరకరంగా ఉంది.సోమిరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు గిట్టుబాటు ధరలు లేక రైతులు రోడ్డు ఎక్కి ఆందోళన చేశారు.మిల్లర్లతో సోమిరెడ్డి కుమ్మక్కు కావడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు.సోమిరెడ్డి ఎప్పుడు కలెక్షన్లు లెక్క పెట్టుకోవడం తప్ప రైతుల ప్రయోజనాలను ఏరోజుపట్టించుకోలేదు.ఎన్నికల సమయంలో చందాలు దండుకోవడంవచ్చిన చందాలతో ఐదేళ్లు గడుపుకోవడం సోమిరెడ్డికి అలవాటుగా మారింది.వరుసగా నాలుగు సార్లు సోమిరెడ్డిని ఓడించిన ఆయన బుద్ధి మాత్రం మారడం లేదు.వచ్చే ఎలక్షన్లో సోమిరెడ్డి కలెక్షన్లు పెంచుకునేందుకే రకరకాల వేషాలు, పాట్లు పడుతున్నాడు.2024 సార్వత్రిక ఎన్నికల్లో సోమిరెడ్డి కనీసం డిపాజిట్ తెచ్చుకుంటే అదే గొప్ప.మంత్రి స్థాయిలో ఉన్న రోజాపై బండారు సత్యనారాయణమూర్తి ద్వారా మాట్లాడించడం పద్ధతి కాదు.అందుకే రోజాకు అందరూ మద్దతు తెలుపుతున్నారు.మంత్రిగా ఉన్న వ్యక్తిపై స్థాయి దాటి మాట్లాడటం పై ఎవరు హక్కు ఇచ్చారు. గతంలో ఎప్పుడూ. ఎవరూ ఇలా విమర్శలు చేయలేదు.మహిళా అని చూడకుండా చేసిన వ్యాఖ్యలతో సభ్య సమాజం తలదించుకుంటోంది. రైతు భరోసా కేంద్రాలకు ప్రధానమంత్రి పేరు కూడా పెట్టాం.

# రాజమండ్రి సెంట్రల్ జైల్ సెటప్..!




### ▶▶ చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి ప్రధాన కార్యదర్శి కాసరం వినూత్న నిరసన

**శ్రీకాళహస్తి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ఆధ్వర్యంలో రాజమండ్రి సెంట్రల్ జైలు సెటప్ ను టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సెట్టింగ్ చూస్తే ఓ సినిమా తయారీకి వేసిన సెట్టింగ్ లా ఉంది. కాసం రమేష్ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు గత 29రోజులుగా చేస్తున్న వినూత్న కార్యక్రమాలు చేస్తూ టీడీపీ అధిష్టానాన్ని ఆకర్షిస్తూ ఆకట్టుకుంటున్నారు. అలాగే అధికార వైసీపీ ప్రభుత్వానికి చురకలు అందించేలా చేస్తున్నారు. చంద్ర బాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, ఆమె కోడలు లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి ఆదేశాలతో మోతమోగించి,కాంతితో క్రాంతి కార్యక్రమాలు చేశారు. తాజాగా ఆదివారం రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్ సెట్టింగ్ వేసి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు వినూత్న రీతిలో నిరసన తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరధారమైన ఆరోపణలతో తమది నేత చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడం అమారుషమని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని చెప్పారు. ప్రశ్నించే గొంతుకలను వైసీపీ ప్రభుత్వం అణిచివేసేందుకు ఇలా నిరాధారమైన నిందాకరోపణలతో టిడిపి అగ్ర నేతలను వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులతో ఇబ్బంది పెడుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని చెప్పారు. మరో ఐదు నెలల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అయితే తమ అధినేత చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా అక్రమ కేసులు నుంచి బయటకు వస్తారని, మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.ఈ సెంట్రల్ జైలు సెటింగ్ నిరసన కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న ఆదివారం 8 అక్టోబరు 2023

# క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు

-తిరుపతి జిల్లా పి. పరమేశ్వర రెడ్డి
-ఐసీసీ వన్డే క్రికెట్ వరల్డ్ కప్-2023 ఫీవర్ ప్రారంభం అయిన సందర్భంగా క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లకు తిరుపతి జిల్లా పోలీసులు హెచ్చరిక
-అమాయక ప్రజలను ఎరగా చేసుకొని సొమ్ము చేసుకోవాలని చూస్తే సహించేది లేదు.
-తిరుపతి నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు.
-క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే ఆంధ్రప్రదేశ్ జూద చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవు.
-క్రికెట్ బెట్టింగ్ లను కూకటివేళ్లతో పికివేయడానికి జిల్లా పోలీసు యంత్రాంగం సిద్ధం.
-జిల్లా పోలీస్ ఉన్నాధికారుల పర్యవేక్షణలో -క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే వారిపై నిరంతర నిఘా ఏర్పాటు చేసి, బెట్టింగ్ రాయుళ్ల భరతం పడతాం.
-క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లపై ఉక్కు పాదం మోపడంతోపాటు బెట్టింగ్ పాల్పడే వారిపై కఠిన చర్యలు.
-క్రికెట్ బెట్టింగ్ ను జిల్లాలో సమూలంగా అరికట్టేందుకు పోలీసు శాఖ సన్నద్ధం.
ఫోటో రైట్ అప్ : మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ .పి. పరమేశ్వర రెడ్డి



తిరుపతి (ప్రశ్న న్యూస్)
క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని తిరుపతి జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి
ఎది సులభంగా రాదు కష్టపడితేనే జీవితంలో ఎదగ గలం.స్వల్ప కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చనే ఉద్దేశంతో అనవసరంగా క్రికెట్ బెట్టింగ్ లో ఇరుక్కుని మీ విలువైన జీవితాలను వ్యర్థం చేసుకోవద్దని జిల్లా యువతకు సందేశం ఇచ్చారు.
ఐసీసీ వన్డే క్రికెట్ ప్రపంచ కప్-2023 ప్రారంభమైన నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లు క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయక ప్రజలను, యువకులను లక్ష్యంగా చేసుకొని, అనతి కాలంలోనే ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చని ఆశలు రేకెత్తించేలా అమాయకులను ప్రేరేపించి మోసం చేయాలని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకునేది లేదని బెట్టింగ్ రాయుళ్లను హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానిత ప్రాంతాలపై ఆకస్మిక దాడులు నిర్వహిస్తూ నిఘా పెంచడం జరిగిందన్నారు.తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించవచ్చనే ఆశ చూపించి అమాయక ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకుని క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించబోమన్నారు. %ూా% జూద చట్టం-1974(చట్ట సవరణ 2020) ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేసి వారి కదలికలపై నిరంతర నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తిరుపతి జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు ప్రజలకు తెలిస్తే సదరు సమాచారాన్ని డైల్ 100 కు సమాచారమివ్వాలని జిల్లా ఎస్పి విజ్ఞప్తి చేశారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసానిచ్చారు.తాను శ్రమించకుండా వచ్చే నగదు వెనుక అనేక కష్టాలు, నష్టాలు దాగి ఉంటాయని యువత గుర్తెరగాలని, అనవసరంగా కేసుల్లో నిందితులుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, తమ తల్లిదండ్రుల కోసం తమ ఆశయాల సాధన కోసం ఉన్నతంగా బ్రతకాలని ఆకాంక్షించారు. బెట్టింగ్ రాయుళ్ళ వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని అలాగే క్రికెట్ బెట్టింగ్ నిర్వహించాలని చూస్తే ఎంతటి వారినైనా వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఈ జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి జిల్లా యువతకు సూచించారు.

# ఉమ్మడి కుటుంబాల ఉనికేది..?



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** ఒకప్పుడు మనుషుల మధ్య ప్రేమాను రాగాలు, ఆత్మీయ సంబంధాలు ఉండేవి. ఇంటి నిండా నాయనమ్మ, అమ్మమ్మ, తాతయ్య, అత్తమ్మ, పిన్ని, బాబాయ్, మామ య్యలతో ఇంటి నిండా కుటుంబ సభ్యులతో కళకళలాడుతూ అందరూ కలిసిమెలిసి ఉండేవారు. వసుదైక కుటుంబం యొక్క ఘనత చాటిచెప్పిన దేశం మనది.
ప్రస్తుతం మారుతున్న సమాజం వల్ల పెరుగుతున్న ఇంటర్నెట్ సౌకర్యం వల్ల గ్రామాల్లో సైతం పెను మార్పులు సంబవించి నాటి ఆప్యాయతలు కనుమరుగై, నేడు సెల్ ఫోన్ ల ద్వారా ఆప్యాయతలను పెంచుకునే మోజులో పడి ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవు తున్నాయి. ఆనాడు ఏ ఇంట చూసిన పండగలు, శుభకార్యాలతో కళకళలాడుతూ ఉండేవి. మారుతున్న కంప్యూటర్ కాలానికిఅనుగుణంగా మనిషి వేరే గ్రహానికి రాకెట్లు పంపడంతోపాటు, ప్రపంచానికి తెలియని ఎన్నో విషయాలను కనుగొంటూ.సృష్టికి ప్రతి సృష్టి చేసే స్థాయికి ఎదిగాడు. కానీ ఈ క్రమంలో అనురాగాలు, ఆత్మీయతలు, ప్రేమానురాగాలు, అనుబంధాలు మరిచాడు. బృందావనం బీటలు వారి బీటలువారి మమకారం మరచి, అహంకారంతో అతలాకుతలమైంది.మనిషి జీవన పరిస్థితిని గమనిస్తే ఒకే ఇంట్లో పెరిగిన వాళ్ళు, ఒకే బడిలో చదివిన వాళ్లు కానీ వయసు పెరిగే కొద్దీ వారి ఆలోచన విధానాల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కారణం మారుతున్న కాలంతో పాటు రోజురోజుకు మనిషిలో పెరుగుతున్న స్వార్థం. చిన్నతనంలో కలిసి ఉంటే కలదు సుఖం అని చెప్పేవారు మన ఎనకటివాళ్ళు. కానీ నేడు దానికి భిన్నంగా కలుస్తుంది కలహాలు పెంచుకోవడం కన్నా విడిపోయి సంతోషంగా ఉండటమే మేలు అనుకునే రీతిలో ఉన్నారు. తల్లిదండ్రులు. ఇలా సమాజం ద్వారా నేర్చుకుని వ్యక్తిత్వవికాసాన్ని కూడా కోర్సులోజాయిన్ అయి నేర్చుకుంటున్నారు. అమ్మమ్మ, నాయనమ్మ, తాతయ్యల అవసరం లేదు. వారు పంచే ప్రేమ ఆప్యాయతలతో పనిలేదు. వారి ఆలోచనలకు విలువ లేదు. పెద్దతనానికి గౌరవం లేదు. అందుకే ప్రస్తుత సమాజంలో ఉమ్మడికుటుంబాలు కనుమరుగవుతున్నాయి.వృద్ధాశ్రమాలు పెరుగుతున్నాయి. చారిత్రాత్మకసంస్కృతి, సాంప్రదాయాలను రాబోయే తరాలకు పరిచయం చేస్తూ... పాత తరానికి కొత్త తరానికి వారధిగా నిలవాల్సిన వారు నేడు వృద్ధాశ్రమంలో దీపాలవుతున్నారు.
నేటి సమాజంలో మనిషి బంధాలను ప్రేమతో కాకుండా ధనంతో ముడి వేస్తున్నాడు. ఎక్కడైతే ఉ ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉందో ఆ బంధాలు దృఢంగా ఉంటాయి అని ఒక సామాజికవేత్త అన్న మాటలు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ప్రేమానురాగాలు ప వ్యక్తపరచటంలో ఇచ్చిపుచ్చుకునే ఎ ధోరణితో అయితే ఆ బంధాలు దృఢంగా ఉంటాయి. కానీ ప్రస్తుతం కేవలం పుచ్చుకునే ధోరణిలో బంధాలు ఏర్పడుతున్నాయి. ప్రేమకు ప్రాధాన్యత ఉన్నచోట డబ్బు నిలుస్తుందేమో కానీ డబ్బుకు ప్రాధాన్యత ఉన్నచోట ప్రేమ అ నిలవదు.
-ఉమ్మడి కుటుంబం వల్ల కలిగే ఉపయోగాలు తెలిస్తే ఎవ్వరూ విడిపోరు!
ఉమ్మడి కుటుంబంలో పుట్టి పెరిగిన పిల్లలకు చిన్నప్పటి నుంచి కుటుంబం యొక్క విలువలు అలాగే పెద్దలను ఎలా గౌరవించాలి అనే విషయాల గురించి తెలుస్తాయి. తల్లిదండ్రులు ఇద్దరు ఉద్యోగ నిమిత్తం బయటకు వెళ్తే చిన్నారుల పాలన చూసుకోవడానికి ఇంట్లో పెద్దవారు ఉంటారన్న భరోసా ఉంటుంది. ఇక ఆర్థిక విషయంలో కూడా ఒకరికొకరు ఎంతో సహాయంగా ఉంటారు. ఉమ్మడి కుటుంబంలో పెరగడం వల్ల ఒకరి పట్ల మరొకరికి ప్రేమానురాగాలు ఉంటాయి. ఉమ్మడి కుటుంబంలో అన్ని వయసుల వారు ఉండటం వల్ల ఎలా గౌరవించా తెలుస్తుంది దీంతో సమాజంలో కూడా మనల్ని మనం
పెద్దవారితో కాస్త సమయం గడపడమే కాకుండా వారి జీవితంలోపొరపాట్లు చేయకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది.
-ఉమ్మడి కుటుంబ వ్యవస్థ
కనుమరుగు కావడానికి కారణాలు:
-అహం అధికారం
సమాజములో పేరుకుపోయిన నిరక్షరాస్యత అనాలోచిత వైఖరి అతి తెలివి అహం ఇతరులను తక్కువగాచూసే మనస్తత్వం అధికార చెలాయింపు చిన్న తప్పును భరించే శక్తి , సహనం ఓర్పు లేకపోవడం
-స్వేచ్ఛా జీవనం
కుటుంబంలో సంపూర్ణ ప్రజాస్వామ్యం రాజ్యమేలడం స్వేచ్ఛా యుత జీవనాన్ని కోరుకోవడం పెద్దల నియంత్రణ లేకపోవడం
-ఒంటరితనం వ్యసనాలు
కుటుంబ వ్యవస్థలోని మార్పులు పరిస్థితులు యువతను ప్రభావితం చేస్తున్నాయి .పిల్లలను హాస్టళ్లలో వుంచి చదివించడం వల్ల సురక్షిత భావన లోపించి ఒంటరితనం వ్యసనాలు పెరిగాయి .యువత లో మాదక ద్రవ్యాల ( డ్రగ్స్) వినియోగం పెరిగింది . వయసు 31 యేళ్లు దాటినా యువత పెళ్లి ముచ్చట ఎత్తడమే లేదు. గత నాలుగు దశాబ్దాలుగా కుటుంబాల్లో జరుగుతున్న మనస్ఫర్థలు, గొడవలతో విసిగి వేసారిన జనం ఫ్యామిలీ వ్యవస్థ వద్దు బాబోయ్ అని తమ పిల్లలకు నేరుగానే చెప్పే విచిత్ర పరిస్థితి దాపురించే సామాజిక ప్రమాద సూచనలు కనిపిస్తున్నాయి.
-నెట్టింట బంధాలు
ప్రపంచీకరణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజిటలీ కరణ విస్తరించి డిజిటల్ ప్లాట్ ఫామ్ పైన ఉన్నటువంటి నెట్టింట (ఇంటర్నేట్)బందియైన సంబంధ బాంధవ్యాలే తమకి నిజమైనవి అని అపోహలో బతుకుతున్న జనం పెరిగి పోతున్నారు.
-ఆన్లైన్ శ్రద్ధాంజలి
ఒక వ్యక్తి మరణిస్తే వాట్సాప్ లో ఫేస్బుక్లో ఆకర్షణీయమైన మెసేజ్ పెట్టి అంతటితో వదిలేస్తున్నారు. తన శ్రద్ధాంజలి( సంతాపాన్ని) నలుగురి మధ్య ఘటించే ఓపిక లేకుండా బిజీ జీవనానికి అలవాటు పడటం శోచనీయం. మోయడానికి కూడా నలుగురు రాని పరిస్థితులు దాపురించాయి.
-ఎవరికి వారే యమునా తీరే
మెరుగైన మానవ సంభంందాలు సత్ ప్రవర్తన సచ్ఛీలత మర్యాధలు అవగాహన కుటుంబ విలువలు పాటించే పరిస్థితులు క్షిణిస్తున్నాయి. మొండిగా మొరటుగా ప్రవర్తిస్తున్నారు. నేను నాభార్య/భర్త నా పిల్లలు అనే సిద్ధాంతం పోయి నాది నాదే అనే పాలసీ వచ్చింది. పిల్లలకు పెళ్లి కాగానే వేరు పడేయటం వేరు పడి సొంత ఇల్లు / అద్దె ఇల్లు తీసుకొని పెళ్లి చేసుకునే సంపూర్ణ స్వతంత్ర వ్యక్తుల సంఖ్య పెరిగపోవటం నూతన ఆచారమైంది. ఎవరికి వారే యమునా తీరే సంస్కృతి నెలకొంది.
-విలువల క్షీణత
కుటుంబ విలువలు,కట్టు బాట్లు ఇక ఉండవు. ఇష్టారాజ్యం రోజులు వచ్చాయి. అన్నా దమ్ములు, అన్నా చెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ళ, భార్యా భర్తల మధ్య బలమైన బంధాలు ఇప్పుడు లేనే లేవు. సమస్త మానవ సంబంధాల స్వభావ స్వరూపాలు మారిపోయి కుటుంబ పరువు ప్రతిష్టలు మసక బారుతున్నాయి. మనిషి తత్వం అంతరించి" మనీ"తత్వం పెరిగింది.త్వరలోనే ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కనుమరుగయ్యే పరిస్థితులు రానున్నాయి. నేటి రోజుల్లో ఎవ్వరూ ఫ్యామిలీ అంటే ఇష్ట పడటం లేదు. చిన్న కుటుంబాలు చింతలేని కుటుంబాలు నాటి సామెత నేడు చిన్న కుటుంబాలలో చింతలు ఎక్కువ గొడవలు వ్యసనాలు' గౌరవాలు తక్కువై వ్యక్తి కేంద్రంగా కుటుంబాలు రూపు మార్చు కుంటున్నాయి.